

# జోగులు

అందే గోపాలకృష్ణమూర్తి

"వో బీడీకట్టలా పారేయ్ కనకాలూ"- అన్న జోగులు కంఠం విని విరుచుకు పడింది పద్దెనిమిదేళ్ళ కనకం.

"బీడీ కట్టా నేదు, సుట్టముక్కా నేదు. ఆ జోగులుగాడు దుకానం కాడికొత్తె కాళ్ళిరిచీమన్నాడు మా అయ్య, సీసు రెట్టి బాదీమన్నాడు, పేణ్ణీలు ముఖాన

జల్లీమన్నాడు. ఆఁ, యేటనుకున్నావో, యేటో! జోబులుకొట్టే యెదవలందరికీ అరువెట్టేందుకేటి మా అయ్య దుకానవెట్టేడు, యెల్లెల్లు, యెదవ్వేసాలెయ్యమోక, ఆఁ-"

"మీ అయ్య నిన్నేటనకుండా నే సెప్తాలేయే, ఆడికీ నా కూ య్యేది మామ్మూలే లే. పారేయ్ ఓ బీడీకట్ట"- చొరవగా చెయ్యి జాపేడు జోగులు.

"ఆఁ, సెప్తుంటే నీక్కాదూ, నెగు నెగు దుకానం దగ్గిర్నించి. పాతబాకీ అనా పైసల్తో ఇచ్చేదాకా దమ్మిడీ అరువెట్టద్దన్నాడు, యెల్లెల్లు?"

"యెల్తాలేగాని, అద్దంలో సూసుకో ఓమాటు. కోపంగా వున్నప్పుడెలా గుంటావో తెలుస్తాది. అచ్చు సినేమాలో "సాయిత్తిరి" లాగానే సూత్తన్నావ్"- అంటూ చిన్న చిటికేసి నవ్వేడు జోగులు.

ఈసారి కనకం మెత్తబడింది. కనకం బుగ్గలు సిగ్గుతో ఎరుపెక్కిపోయినయ్. కళ్ళల్లో అదోలాటి వింత కాంతి తళుక్కుమన్నది. క్షణంపాటు బుగ్గమీద చెయ్యిపెట్టుకుని, ఒక్కసారి ఉలిక్కిపడి సంబాళించుకొని, మళ్ళి పెంకిగా "సాలుసాల్లే, వకపెక్కిలాడమోక! ఆకరిసారిగా ఇస్తున్నా, ఆఁ బాకీ అంతా జోబీలు కొట్టే తీరుత్తావో, ఊదమాడె తీరుత్తావో, రెండ్రోజుల్లో అంతా ఇచ్చేపోతే కాళ్ళిరగ్గొట్టేత్తానని సెప్పమన్నాడు మా అయ్య!-" అంటూ బీడీకట్ట నొకదాన్ని జోగులిమీదకు వయ్యారంగా విసిరింది కనకం.

తాపీగా ఓ బీడీ వెలిగించాడు జోగులు. ఓ దమ్ములాగి 'తుపుక్కు'న ఉమ్మి, బీడీని పళ్ళమధ్యనొక్కిపెట్టి, పొగవదుల్తూ "సూసేవా కనకం!" అన్నాడు దేనికో ఉపోద్ఘాతం ప్రారంభిస్తున్నట్టుగా.

"ఏటి సూసేది, నీ దొంగ మొహం!-" ఈసడించింది కనకం. అదేం పట్టించుకోలేదు జోగులు,

"సూడు, ముందొచ్చి బీడీ కట్టిమ్మంటే "ఛీపో"మ్మన్నావ్, సర్లే, నీ మనసుకి కాసేపు సంతోషం కలిస్తే వొక్క బీడీకట్టేటి, పదైనా అరువిచ్చేస్తావని నాకు తెల్సు. అంచేతనే నువ్వు సినేమాలో 'సాయిత్తిరి' లాగున్నావన్నాను. నీ మనసు కానందమైంది, నే నడిగిందిచ్చేసేవ్. ఔనా? అంటే యేటన మాటా, నీసేతపనెయ్యించుకుందికి నిన్ను సంతోష పెట్టాల్నొచ్చిందన్నమాట! నువ్వు కుర్రముండవి. నోకమంటే యేటో తెల్దు. యెంతసేపూ యెన్టీవోడు, సాయిత్తిరీ, జమునా- యీళ్ళు తప్ప నీకు బైటపెపంచకం తెల్దు. అంచేత సిన్నమాటతోనే సంబరపడిపోయి నాక్కావల్సిన పనేసిపెట్టేవ్. అవునా? మరి నోకంలో అందరూ నీలాటి యెర్రిబాగులోళ్ళే? ఆపితల యీడికీ, యీడితల ఆడికీ సెకసెకా నువ్వు కోకలు మార్చినట్టు మార్చిగల్రు. ఆడి జుట్టుముడి ఈడికీ, ఈడి జుట్టు ముడి

ఆడికీ యేసి, యిద్దర్నీ, సైదులుగాడు తోలుబొమ్మ లాడించినట్టు- ఆడించ గల గొప్పగొప్పోరుంటారు కనకాలూ ఈ భూపెపంచకంలో! అందరి మనసులూ ఆనందపెట్టి పనుజ్జేయించుకోవాలంటే సిన్నసిన్నమాటజ్జాల్తొయ్యాను కున్నావేటి? పెద్దపెద్ద మూటల్తేవాల! మూటద్దెస్తే, మిద్దిమీదున్న మినిష్టేర్నైనా సరే, కారుల్లో తిరిగే కలట్టేర్నైనా సరే, నీక్కుబురంపి మరీ పనేసి పెడ్తారు. ఆళ్ళాసి సెప్తే నీకేటి తెలుస్తదిగాని, సూడు, నీ దుకానాన్కి రుసుం సెల్లించడం ఆలిసమైందనుకో, మున్సిపాల్టీ వాడొస్తాడు, ఆడికో బర్కిలీ సిగరెట్టూ, ఐసులో యేసిన కలరుకాయా యిస్తాడు మీ అయ్య. అదిచ్చుకుని మళ్ళీ మీ దుకానం కేసి, మీ అయ్య కబురెట్టే దాకా రానేరాడు మున్సిపాల్టీవోడు. అవునా? సీకట్లో లైట్లేకండా సైకిలేసుకొస్తంటాడు మీ అయ్య. బీటు పోలీసు పట్టుకుంటాడు. కేసు బనాయిస్తానంటాడు. కోర్టు సుట్టూ తిప్పుతానంటాడు. మీ అయ్యేటిసేస్తాడు? వొకటో, రెండో అందిచ్చి, దణ్ణం పెట్టొస్తాడు అంతేనా? మొన్న మీ మేనత్తనీల్లాడినప్పుడు మీ మావేటి సేసేడు? గేటులోపలికి ఆడమనిషున్న రిక్షా నొగ్గడానికి ధర్మాసుపత్రి గేటుకాడోడికి కాఫీ డబ్బులిన్నించి, కడుపులోంచి పిండాన్ని బైటికి లాగిన డాకటేరు బాబుగోరి ముడిపిదాకా మూడు నాలుగొందలు పోసేడానేదా? ధర్మాసుపత్రి కదాఅది సబువేమరి? అది నాయమే? ధర్మఁవే? సూడు కనకాలూ, న్నాయానికీ, ధర్మానికీ నూకల్లేవీ భూమ్మీద. మాయా, మతలబూ, ఘరానా, మోసం- వో- ఇయ్యంటేనే మేడలుకట్టిగలవ్, వూళ్ళో గొప్పోడి పక్కన సోగ్గా కూసుండగలవ్, ఆనక నీ సుట్టూతలా సేర్మెన్లూ, కలకటేర్లూ, యినస్పెట్లూ, మినిష్టేర్లూ కార్లేసుకు తిరగేస్తారు. అప్పుడే, కాలుమీద కాలేసుక్కూసుని "రాజుని తాతా" అని పిల్చిగలవ్. అంచేత, మోసం సెయ్యాల, లంచాలెట్టాల, పనులు సెయ్యించుకోవాల, నేపోతే బతకలేవ్ కనకాలూ, బతకలేవ్! తెల్సిందా?"

బీడి కాలుస్తూ, ఏదో ఆలోచిస్తూ చెప్తున్న జోగులివైపు చిత్రంగా చూస్తూ కూర్చుండిపోయింది- కనకాలు. ఏఁవీ తెలియని కనకాలుకి జోగులి మాటల్లో ఎన్నో నిజాలున్నట్టనిపించింది. అన్నీవిని, ఎన్నో కొత్త విషయాలను తెల్సికొన్న సంతృప్తితో, "ఇంతలేసి నీతులూ, పుపన్నేసాలూ సెప్తావ్, ఆ ముండా దొంగతనం మానీసి, హాయిగా బతకలేవ్ జోగులూ? ఇన్ని నీతులు సెప్పే నీకు దొంగపన్జెయ్యటం తప్పని తెలవదా? అంటూ ఎదుర ప్రశ్నవేసింది కనకాలు.

"నిజఁవే కనకాలూ నిజివే. దొంగపన్జెయ్యడం తప్పు కాదనెవలన్నారు? రొండోకళాసు పుస్తకంలోనూ అదే

పాఠం నేర్పిస్తారు, పోలీసుబాబూ అదే మాటంటాడు. కోర్టులో జడిజీగోరూ ఆ వూసే సెప్తాడు. యిప్పటికీ నాసూ తప్పేనంటా. కాని అది సెయ్యటం యెవరు మాన్తన్నారు? నా బోటోడు సేస్తే యెంటనే దొరికిపోతారు గనక అది దొంగతన మన్నెప్పి జెయిల్లో యెడ్తన్నారు. హైక్లాసోళ్ళు, పెద్ద పెద్ద ఆఫీసరు బాబులూ సేసేదే టనుకున్నావ్? ఆరు, ఆ మారాజులు దొంగతనాన్ని దొంగతనంలా సెయ్యరు. హైక్లాసోరు గనక హైక్లాసుగానే సేస్తారు. ఆరు ఓ లెక్క దొరికేట్టుగా సెయ్యరీపన్లు. ముందు ఆరికింద పంజేసే వుజ్జోగుల్ని అడ్డెడుకు సేస్తారు. ఒకేల దొరికిపోతే సిన్నవుజ్జోగాలోళ్ళ పీకలు పోతయ్. పెద్ద బాబులు యింకా దొరల్లాగానే సోకు సేస్తారు. నా బోటోడు దొంగతనం సేస్తే పక్కోడికి తెలిసే తెలీదు. ఆడికి బాదే అంటదు. సాఫీగా, సడీ సప్పుడూ లేకండా జరిగిపోద్ది. పెద్దోరుసేస్తే, అబ్బ అలాక్కాదు. మనిషిని పట్టుకు పింఢ్రించేస్తారు; అజ్జీ రాసి రంపాన్నెట్టి ఆడిసేత డబ్బు కక్కిస్తారు. ఆణ్ణి సిత్రవాధసేసి, నరకం సూపించి, ఆడి తిప్పలాడికెట్టి, ఆడి సొమ్ముకాజేసి, "యింకెప్పుడూ యిలాటి పన్జెయ్యమోక" అన్జెప్పి ఒగ్గిస్తారు, ఈటన్నిటినీ దొంగతనాలన్రు. "లంచం తినడ"వని అందంగా అంటారు. అంటే "దోపిడీ" అన్న మాట. యెంతపెద్ద హోదా, వుజ్జోగం అయితే అంత బాగా దోపిడీ చేస్తారన్నమాట! అంత తెలివిలో, అంత చలాగ్గా మసుల్తారన్నమాట! అయితే కనకాలూ, ఈ దొంగతనాలూ, లంచాలూ, దోపిడీలూ ఏదోవో రోజున తెలిసిపోతయ్‌గదా! మన సర్కారోళ్ళు యీళ్ళతో పనులు సెయ్యిస్తూ, యీళ్ళమీదే వో కన్నేసి వుంటారన్న మాట. యెలాగైనా సర్కారు సర్కారే గదా? యెన్ని తెలివి తేటలూ, అనుభవాలూ లేకపోతే సర్కారోళ్ళు ఆ పొజిషను కెళ్ళగల్రు? అలాగ, సర్కా

---

టీచర్: చంద్రుడు, చైనా- యీ రెంటిలో మిక్కిలి దూరంగానున్నది ఏది?

విద్యార్థి: "చైనా"

టీచర్: అట్లని ఎందుకనుకున్నావ్?

విద్యార్థి: ఎంత రాత్రియైనా మనం చంద్రుణ్ణి చూడగలం గానీ "చైనా" ను చూడలేం.

రోళ్ళు పెద్దపెద్ద ఆఫీసరు బాబులమీద. అంటే యెవరనుకున్నావ్, మన యినస్పిట్టర్లూ, యస్సయ్య బాబులూ, సూపరెంటు బాబూలూ, ఆళ్ళకంటె యింకా పెద్ద పెద్ద ఆఫీసరు బాబు గోర్లన్నమాట - నిగా యేసుంచి, సైమెచ్చితలికి కిసుక్కున్నాక్కేసి, వుజ్జోగాల్లోంచి పీకిపారేస్తరన్నమాట! సదూరాని దానివి, ఈ వూసులన్నీ నీ కేటి తెలుస్తయ్‌లే. పేపరు సంగలిగితే యిలాటి యెన్నో! అంచేత, పేదోడూ సేస్తాడు దొంగతనం, గొప్పోడూ సేస్తాడు. అది తప్పని తెలిసినాసరే అది జరుగుతానే వుంటది. శిచ్చపడతానే వుంటది, నాకు తెలీ కడుగుతాను కనకాలూ, మీ అయ్య ఈ కొట్టెటినా, నేను జోబీలు కొట్టినా, కుష్టుహోగపోడు అడుక్కున్నా, ఆఫీసరు బాబులు వుజ్జోగం సేస్తూ లంచాలు తిన్నా, సక్కని ఆడగుంట వొల్లమ్ముకున్నా, అంతా యెందుకు? కడుపు కక్కురితికేగదా? ఆ కగుపుకోసం ఎవుడికి సేతనైనది ఆడు సేస్తా వుంటాడు. అందులో తప్పే[illegible]?" అంటూ మరో బీడీ వెలిగించాడు జోగులు.

"మా గొప్ప వుపన్నేసం యిచ్చేవు గాని, యింకసాల్లే, యెల్లు, కాలేజీ వొగ్గే యేళైంది, యిస్టూడెంటు కుర్రోళ్ళ సిగరెట్ల బేరాలొస్తయ్. యెల్లెల్లు"-అన్నది కనకాలు, జోగులి తెలివితేటలకు లోపల్లోపలే మెచ్చుకుంటూ.

"యెడతా, యెడతా; అదిగో, నాకూ బేరం తగిల్నట్టున్నాది. ఆ యెర్రకారు సూడు"-అంటూ ఆ జంక్షన్‌లో అప్పుడె ఆగిన పొడుగాటి ఎర్రకారునూ, దాన్లోంచి వయ్యారంగా దిగి, రోడ్డు మీదున్న పాతికేళ్ళ "అబ్బాయిగోరి" దగ్గరికి ఎంతో ఆనందంగా నవ్వుతూ వెళ్తున్న ఓ "గొప్పింటి అమ్మాయి గోరి"ని సమీపించాడు జోగులు.

"వోహో! ఆ బాబుగారి పేరు గోపాలం బాబన్న మాట! ఈయమ్మా యిగోరిపేరు వుషమ్మగోరన్నమాట! వొకరొన్నొకరురోడ్డుమీదనూసుకొనేసరికి వొలు మర్చిపోయి, యింగిలీసులో పేల్లెట్టి, కేకేసుకుని, సుట్టుపక్కలేటి జరుగుతుండాదోకూడా నూస్కోకుండా, వుసారుగా వూసులాడేసుకుంటున్నారు రోడ్డుమీద. కారు తోలడ మొచ్చిన ఆడపిల్లలంతా సినేమాలొలాగా రోడ్ల మీదే అబ్బాయిగోర్లతో ముచ్చట్లాడ్తారన్నమాట! ఆడుకోండమ్మా ఆడుకోండి. తం లాటో ంచేాని మాకు కడుపుల్నిండవ్‌" మనసులో నే సుచ్చట పడ్తూ కారు ప్రక్కనే నిల్చుని అటూ ఇటూ చూసి, మెల్లగా "డ్రైవింగుసీటు"లో ఉన్న "హేండ్ బ్యాగ్" మీదకు చెయ్యి పోనిచ్చి, మరుక్షణం ప్రక్క సందులోకి మాయమై పోయాడు జోగులు.

"మూడొందల యాభై అయిదు న్నర, వొక పెవాల రంగు కణికీ, వో పువ్వుల జేబురుమాలూ—వావుంది, లేసి నేళ గొప్పది. ఈ దెబ్బతో సిల్లర బాకీలన్నీ తీర్పేసారేమోల!"—"హేండ్ బ్యాగ్" లో సరుకు చూసుకుని మురిసి పోతూ హుషారుగా ఈలేసుకుంటూ. ఏదో జ్ఞాపక మొచ్చినట్టుగా "ఆఁ!" అనుకొన్నాడు జోగులు. రెండుమూడు సందులు తిరిగి, ఓ పెద్దసెజు పాక దగ్గరి కెళ్ళి "సింహాచలం మావోయ్!" అన్నాడు ఊపుగా.

"రారా జోగులూ రా, సందేలడా బేరం లావవ్వనేదు. యిదిగో, ఈ పంతులుగోరు వో పావలా సిల్లర డబ్బు తేసుకొచ్చి గళాసు కావా లన్నాడు. కాసేపుంటే ఆళ్ళ గుంట ట్టొచ్చి మిగిలిన సిల్లర యిస్తాడంట; పోన్లే బతికి పెడ్డోళ్ళగున్నాడు. యే కష్టం గొచ్చిందో యేటో లెమ్మని ఓ గళాసందిచ్చే. నాలుగ్గుటకలు మింగి అలా తొంగుంటి పొయ్యేడు యెళ్ళ మంటే సెళ్ళడు. యెక్కడో బళ్ళో మేష్టు పని సేసేట్ట! మజ్జిలో పుణ్యో గంలోంచి తీసేసి పొమ్మన్నార్ట సర్కా రోళ్ళు యేదో గోడు సెప్పుకుని నా ప్రాణం తోడీసీడంటే నమ్మ జోగులూ! మనం మాత్తర వేటి సెయ్యగలం? వుజ్జోగంలోంచి సర్కా రోళ్ళు పీకేస్తే, యీ ముసిలోడు మన ప్రాణానికి మేకై కూసునేట్టున్నాడు. యీయేళ వో పావలా సిల్లరిచ్చి అత గళా సిమ్మన్నాడు. రేపచేల వొట్టి సేతులో వొచ్చి రొండు గళాసు లిమ్మంటాడు. అప్పుడేటి సెయ్య గలం? వోరి జోగులూ, యేటి ముసి లోణ్ణి అలా మొగాదిగా సూస్తన్నావ్? మేస్టరుగోరు నీ కెరుకేటి?"—మాట లాపుజేసి జోగులివైపు ప్రశ్నార్థకంగా చూసేడు. "కల్లుపాక ప్రొప్రయిటరు సింహాచలం!"

"సింహాచలం" మాటలను పట్టించు కోకుండా ముసిలాయన వైపు తిరిగి "బాబూ, తమరు లెక్కల మేష్టారు గోరేటి?" అన్నాడు జోగులు వినయంగా.

మైనం రాసినట్టున్న వంచెతో, నల్లటి చిరుగుల కమీజాతో, లోతుకు పోయిన ఎర్రటి కళ్ళతో, పీక్కు పోయిన దవడలతో, అట్టలు కట్టేసిన జుట్టుతో, చిందర వందరగా అస హ్యంగా పెరిగిపోయిన గెడ్డంతో, అప్పుడే తాగిన కల్లు కంపుతో, సగం కాలిపోయి బతికొచ్చిన శవంలాగున్న "ముసిలాయన" అంత మైకంలోనూ జోగులివైపు "బా" నన్నట్టు దీనంగా చూసేడు.

చలించిపోయేడు జోగులు. అక్క డే వున్న బల్లచెక్కమీద కూలబడి పోయి "రామ రామ!" అనుకొన్నాడు. "భగవంతుడా! యెంతెంతవోళ్ళని యెలాసేసి పాడేస్తావయ్యా! నీకు నిజంగా న్యాయమంటే యేటో, ధరమ

పంతే యేటో తెలు. నిన్ను నమ్ముకునోన్డికి నూకల్లేపు. నీకు సెయ్యెత్తి దండమెట్టేవోడికి గుక్కెడు గెంజి నీళ్ళన్నా పొయ్యవ్! రామచెంద్రా-"

"యేటిరా నీ సొద? యెవరీ ముసిలాయన? యేటి, యెప్పుళ్ళొంది నువ్వేటిలా అయిపోతన్నావ్?" విస్తుబోతూ అడిగాడు 'సింవాచలం'.

"యేట సెప్పేది సింవాచలం? యీ బాబుగోరు, ఈ మేష్టరుబాబుగోరు నాకు సిన్నప్పుడు సదువు సెప్పినాయన. నాకేటి యెంతమంది గొప్పింటోరికో యెంతమంది గొప్ప గొప్పోరికో, సెవి మెలేసి సదువు సెప్పేవోరు. ఈరికాడ సదుంకునోళ్ళు యిప్పుడు పెద్ద పెద్ద కలకటేర్లూ, యినస్పెటర్లూ సేస్తన్నారు. 'నా దగ్గర సదూకునోళ్ళంతా గొప్ప గొప్పోరైపోతార్రా. అప్పుడేన్నెవరో మీ మొకాలకి గుర్తుంటదు. నాకు మాత్రం ఫలానావోడు నా దగ్గర సదూకున్నాడన్న సంతోసం యెప్పుడూ వుండిపోద్ది' - అనేవోరు సింవాచలం ఈ మేష్టరుగోరు. అయితే నా బోటోడున్నాడనుకో, యిలా సెడిపోయినోడు పాటాలు సెప్పేయేళ యినేవోణ్ణేటి? యెప్పుడు పంతులుగారు 'బోరుడు' తేసి తిరుగుతారా, యెప్పుడు బైటికి ఎగేద్దామా-అనే సూసేవోణ్ణి. అందుకే యిలా తగలడిపోయేను సింవాచలం మావా! అయితే యీ బాబుగోరికేటి యీ అన్నేయం?


"మనవేటి సెయ్యగలం సోగులు? ఒకణ్ణి బాగు సెయ్యాలన్నా ఒకణ్ణి మాపెయ్యాలన్నా అంతా ఆ భగవంతుడిష్టం. నువ్వూ నేనూ యేటి సెయ్యగలం? యిందా యీ గలాసిచ్చుకో-"

సింవాచలం అందించిన గ్లాసును రెండు గుక్కల్లో ఖాళీ చేసి ప్రక్కన పెట్టేడు సోగులు.

"అన్నట్టు మేష్టరు బాబుగారూ. తవరికి ఓ గుంటడుండేవోడు, అఁ- ఆడిపేరు రావుడు, రావుడేటి సేస్తన్నాడు బాబు?"

రాముడి పేరు విని మరోసారి తలెత్తి సోగులివైపు చూసేడు మాస్టరుగారు.

"సింవాచలం మావా! మేస్టరుగోర్కి అప్పుడో పదేళ్ళ గుంటడుండేవోడు. ఆ గుంటడు లెక్కలు సేసేవోడు, ఓయబ్బో వొందకొండి! యిస్కూలంతా ఆ గుంటడి గురించి యిసిత్రంగా సెప్పుకునేవోరు. పెద్దోడైనాక యింజనీరు బాబైపోయి, తెల్లదొర్లు కట్టిన 'గోదారి బిడ్జి' పడిపోతే ఆ బాబే అంత 'సాంగు' గానూ కట్టేసడని మేస్టరుగోర్లంతా అనుకునేవోరు. ఆ బాబు యేటి సేస్తన్నాడో యేటో! మన మేస్టరుగోర్కి 'వొర్లిష్మి' అని సూడ ముచ్చటగుండే ఓ అవతూతురుండేది. అచ్చు సినేమాలో తెమునే అనుకో? ఆ యిమ్మ యెంత సదు కనుకున్నావ్? బిద్యేలు పదివినోటితో కూడా తడుంకోకండా యింగిలీసులో మాట్లాడీసేది. అందరూ యింగిలీషు




ముక్క నోట్లో తిరక్క ఆయమ్మాయి కేసి సిత్రంగా సూసీవోరు. ఆయమ్మ యింగిలీసులో కాలేజీ మేష్టరమ్మ అయిపోద్దని అందరూ సెప్పుకునే వోరు. మరాయమ్మ ఏటి సేస్తందో ఏటో ?"

"యేం సేస్తది, మేష్టరుబాబు పెళ్ళి సేసుంటాడు. పిలా జల్లాతో కాపురం సేస్తుంటది దెక్కడో" - తన పని చేసు

కుంటూనే సమాధాన మిచ్చేడు సింహాచలం.

"ఆయమ్మ నాన్న యీ బాబుని కూసింత దగ్గిరెట్టుకోవద్దా ? యెంతైనా కన్న తండ్రిగదా ! కష్టాల్లో వున్నోడు కదా ! యేనూలే, ఆ అల్లుడెవాడోడో ? ఏదో చెప్తున్న జోగులు గుమ్మంలోంచి లోపలికి తొంగి చూస్తున్న ఓ 'బస్ డ్రైవర్లు [illegible]' "సోరా పో పంచా

అడ్డాక యెవరికొక్కనలి నీఖర్సూలు!"
అంటూ మందలించాడు. కుర్రాడవేమీ విన్పించుకోలేదు. పెట్టె బైట పెట్టి ఒక చేత్తో మాసికల నిక్కరును పైకి లాక్కుంటూ, కళ్ళమీద పడుతున్న జులపాలను వెనక్కు విసురుకొంటూ లోపలికి కొచ్చి ముసిలాయన దగ్గిర ఆగి, తట్టి లేపి ఆయన చేతిలో కొంత చిల్లర పెడుతూ "ముప్పై అయిదు పైసలు నాన్నా!" అన్నాడు ముదిరిపోయిన కంఠంతో.

అదిరిపడ్డాడు జోగులు! ఒక్కసారి లేచి నిల్చున్నాడు. శపించబడ్డ మనిషిలా, నల్లగా, పొట్టిగా ఎండిపోయి ఎముకలు బైటికొచ్చి ముదిరిపోయి వున్న ఆ కుర్రాడికేసి భయంగా చూస్తూ "నీ పేరు, నీ పేరు ..రాంవృడేటి బాబూ?" అన్నాడు చలించిపోతూ.

"అవును!" నిర్లక్ష్యంగా జవాబిచ్చి 'ఐసు పెట్టె' తీసుకుని విసురుగా వెళ్ళిపోతున్న రాముడి వైపు గుడ్లప్పగించి చూస్తూ నిల్చుండిపోయాడు.

ఘోరం మావా! పరమఘోరం! యిం దుర్మార్గం యెక్కడా వుండదు. నే సెప్పేను సూడు. రాంవృడని, ఇంజినీరు బై పోతాడనీసు ఆ గుంటడే యీడు! రాంవ, రాంవ!!" జోగులి కళ్ళల్లో నీళ్ళు తిరిగినయ్.

"ప్చ్!" అంటూ దీపాలు వెలిగించేదు 'సింహాచలం'. చేతిలో శ్రీకారం చుట్టుకొని,కళ్ళకద్దుకున్నాడు. ప్రక్కనే గూట్లోవున్న దేవుడి బొమ్మకేసి తిరిగి దణ్ణం పెట్ట లెంపలేసుకొన్నాడు.

ముసిలాయన కళ్ళల్లోంచి రెండు నీటిబొట్లు 'టప్'మంటూ నేలమీద బడ్డయ్.

సింహాచలం అగరొత్తులంటించి దేవుడి పటం చుట్టూ తిప్పేడు. ఒళ్లు మండుకొచ్చింది జోగులికి. ఒక్క ఊపులో వెళ్ళి ఆ పటాన్ని నేలకేసి కొట్టేసే ప్రయత్నంలోవున్న జోగులు 'అయ్యో బాబోయ్!' అన్న ఆడమనిషి కంఠం విని అదిరిపడి ఆగిపోయాడు.

"అయ్యొబాబో! నా దరిద్రానికి తోడు ఇదొకటా? నేనేం చెయ్యాను? నన్నూ, రావుణ్ణీ ఏ గొంతో పిసికి చంపి నువ్వీ పాడుపన్చెయ్. మనకున్న కష్టాల్తోపాటు ఈ తాగుడుకూడానా, నాన్నా! నడునాన్నా-యింటికి నడు!" జోగులుమీద పిడుగు పడినట్లయింది.

ఎముకల పోగుకి మాసిన చీర, మాసికల రవిక తొడిగితే కనబడే ఆకార మొకటి ఒగురుస్తూ ముసిలాయనను బల్లచెక్కమీనుండి లేపే ప్రయత్నం చేస్తున్నది. అడుగులో అడుగు వేసికొంటూ దగ్గరగా వచ్చి ఆ ఆకారంవైపు పరీక్షగా చూసేడు జోగులు.

"అన్నా! హోర్లక్ష్మే!" అనుకోకుండా బైటికనేసాడు. విస్తుపోతూ

జోగులివైపు చూసింది వర్లష్మి." బాబూ, మీకు చెయ్యెత్తి దణ్ణమెడతాను, ఈ ముసిలాయనకి మాత్రం తాగుడు అలవాటు చేయకండి బాబూ ! కష్టాలు మర్చిపోదామని వచ్చి ఉంటాడు. అంతే, మరేంలేదు. మీకు పుణ్యముంటుంది, ఆ సారాయో, కల్లో ఈయనకి మాత్రం పొయ్యబోకండి." అంటూ ముసిలాయన్ని నిల్పోబెట్టింది 'వర్లష్మి'.

ఒక చేతిలో ఏదోమూటను పట్టుకొని, మరో చేత్తో 'ముసలాయన్ని పట్టుకొని ముందుకు నడిపిస్తూ తీసుకుపోతున్న 'వర్లష్మి' వైపు చూస్తూ బొటబొట కన్నీరు కార్చేడు జోగులు'

"ఏటి జోగులూ, ఈ నేడుపులూ పెడబొబ్బలూను, దీపాలెట్టిన యేళకి ! అంత జాలేసుకొస్తే, యెల్లి యేదో సాయంసేసిపెట్టు !" కసుక్కుంటున్న సింవాచలాన్ని లెక్కచేయకుండా బైటకు పరుగెట్టాడు జోగులు.

• • •

"తల్లీ వొర్లష్మమ్మా ! నువ్వు నా సెల్లెమ్మలాటివానివి, మేష్టరువాబు నా కన్నతండ్రిలాటోరు. యినమ్మా, సెల్లెమ్మా. యింద ఈ డబ్బు దగ్గరుంచు. ఇంట్లో గెంజికాయి; దీపమెట్టు నాన్న గోర్కి సుబ్బరమైన పంచీ, కమీజూ కొను, రాంవుడికి రెండు పంట్లాంలు కుట్టించు. నువ్వు తల్లీ, వొంటీనిండా గుడ్డ కప్పుకో, ఇందులో మారే సెడ్డ వుద్దేశం లేదమ్మా నాకు. నా మాటను తల్లీ ! మేష్టరుగోరు బతికి సెడినోడు ! ఆరూ, ఆరి పిల్లలూ ఇలా కనాకష్టంగా బతుకుతుంటే సూడ్లేనమ్మా ! నా బోటోడు గాలికి బతికిగలు ! అడుక్కుతిని బతికీగలు ! కాని మేష్టరుబాబు అలా సెయ్యలేరమ్మా ! ఆరి దారేరు. తిండికి లేపోయినా అభిమానానిక్కి ప్రాణం యెత్తారమ్మా. అలాటోరికి దేవుడన్నాయం సెయ్యడమ్మా. యెప్పటికైనా 'లష్మి' నీ సేతికొస్తదమ్మ, నువ్వు నాలుకొంకాలాల పాటు సల్లగున్నప్పుడు నా సొమ్ము నాకిచ్చేద్దూగానమ్మా, యింద, కాదనమాక, నీ అన్నలాటోణ్ణి నీవెప్పుడూ నవ్వుతూ ఉండాలని దేవుణ్ణి కోరుకుంటానమ్మా : యేదీ, నవ్వుతల్లీ, వొర్లష్మి తల్లి ! నీకీ వొయసులో యింతలేసి కష్టాలామ్మా ? లేదమ్మాలేమ, ఏడవకు, కళ్లు తుడుచుకోమ్మా, కళ్లుతుడు, నువ్వు సెలాకీగావుండు, సురుగ్గా తిరుగు. నాన్నని కనిపెట్టుకుండు, తమ్ముణ్ణి ఆ పని మాన్పించి. యిస్కూల్లో జేర్చు. గొప్పోడవుతాడు. నువ్వూ వొకింటిదానివవ్వుతావ్, ఇంకేటి కావాల నాన్న గోర్కి ?"

అప్రయత్నంగా పంజరానిక్కి అతికష్టంగా చర్మం బిగించినట్టున్న 'వర్లష్మి' ఆకారాన్ని చూడలేక, చేత్తో బాధగా కళ్లుమూసికొని, గుండెలోని బాధనంతటినీ వెళ్ళగక్కుతున్నాడు జోగులు.

అడుగు ముందుకు వేయలేక అలాగే నిల్చుని అయోమయంగా చూస్తూ ఉండి పోయింది వరలక్ష్మి.

"యిందమ్మో. మూడొందల యాభై అయిపున్నర! దగ్గిరుంచు. నూకర్తెప్పించు. గెంజి కాయి. నాసన్నగోక్కోయ్యి. ఆ కల్లు పాక దగ్గిరకెళ్ళనియ్యమోక. నీకేటి కావలస్తె అది నాతో సెప్పు. సువ్వేటీ యెనకదియ్యక. నే వున్నాను. నీకేవీ అనుమానమొద్దు. సందేహం వొద్దు. మెళ్ళొస్తానమ్మో. మళ్ళా యీలుంటే రేపొస్తా. ఈ రోజునుంచీ నువ్వా పాసిపనికెళ్ళడం మానీయ్. హాయిగా నాన్నని కనిపెట్టుకుంటు-" అక్కడే వున్న బల్లమీద డబ్బుపెడ్తున్న జోగులికి చెయ్యెత్తి దణ్ణంమాత్రం పెట్టగల్గింది వరలక్ష్మి.

* * *

గుండెల్నిండా సంతోషం పేరుకుపోయింది జోగులికి. హాయిగా ఈలేసుకుంటూ "సినేమాల జెంక్షను" కాడికొచ్చి "యేటిసేద్దారి?" అనుకొంటూ నిల్చున్నాడు. అటూ ఇటూ చూస్తున్న జోగులి గుండె ఒక్కసారి "ఝల్లు"మన్నది. ఎదురుగా ఎర్రకారు! వెనకాల పోలీసు జీపు!!

బలమైన చెయ్యొకటి అనుకోకుండా మెడమీద పడింది. "యెదవా, కార్లో



"బ్యేగ్" కొట్టేసేవా? యేదీ?"- రెండు బలమైన బూటు తాపులు!

నిస్సయంగా క్రిందపడిపోయేడు జోగులు. ఔననీ, లేదనీ యేదీ అన లేదు "ఫోర్‌నాట్‌వన్, కొట్లోపారేయ్ యెదవని!" - ఒక లారీదెబ్బ! "అబ్బ" - అని మూలగడంమాత్రం గుర్తుంది జోగులికి!

♦ ♦ ♦

"మెత్రకారులో "యాండ్‌బ్యేగు" కొట్టేసిన కేసూ, సేర్‌కొట్లో సేతి వోచీలు పోయినకేసూ. కరణంగా గోరింట్లో కోడిపెట్టలు పోయినకేసూ, సినేమాహాల్లో సైకిలుపోయిన కేసూ, అన్నీ "యెస్సయ్యగోరు" తనమీదే బనాయించి. సేసినోనెరానికి, సెయినో రానికీ శిచ్ఛగా, సర్కారోళ్ళ సేత ఏణ్ణర్ధం జెయిలెయ్యించి" నందుకు జోగులు అట్టె బాధపడలేదు "జెయిలు కెళ్ళడం నాకు మామూలే! యెళ్ళే ముందర వొక మంచి పంజేసేను గనక నాకింకేటీ బాదలేదు. గొప్పోరి నోటికాడకొట్టి, పేదోరికి పెట్టడం తప్పెలాగవుతాది? మన ప్రభుత్వం ఏటి సేసింది? దేశంలో రాజు గార్లందరి భూవులూ, ఆస్తులూ సొంతం జేసుకోలేదూ? తిండికి లేనోడికి తిండెట్టాలనీ, బాగుసెయ్యాలనీ గదా దాని వుద్దేశం. అలాగే నేనూ సేసేను. బతికి సెడ్డోణ్ణి



బాగుసెయ్యాలనేకదా నా వుద్దేశం! యెన్నిపాపాలు సేసినా, సచ్చేముందు వొక్కపుణ్ణెకార్యం సేస్తే సాలంటారు. మంచి పంజేసేనన్న సంతోసం నాకుంది. అదే నాకు పదేలు! యెవరేవంటే నాకేటి? యెన్నేళ్ళు జెయిల్లో యేస్తే నాకేటి?" - తనకు తనే సర్ది చెప్పుకుంటూ, "మేష్టరుగోర్ని, ఆరి పిల్లల్ని సల్లగా సూడు భగవంతుడా!" అని ప్రార్ధిస్తూ, రోజులు గడపసాగేడు జెయిల్లోని జోగులు.

♦ ♦ ♦

"యేటి సకాలూ వుషారుగున్నావ్? మా బావా వాళ్ళు సేసేవే? మీ అయ్య మొగుణ్ణి తేలేదేటింకా?" అన్నాడు జోగులు, దుకాణంమీది కనకాలుతో.

"ఒవరూ, జోగులా? జెయిల్లోం చెప్పుకొచ్చీసేవ్? సిగ్గునేపోతే సరి! ఛీ! ఛీ!" ఉమ్మేసి ముఖం ప్రక్కకి తిప్పుకున్నది కనకాలు.

"యేసేరు, పైపైపోనాక ఒగ్గీసీరు! ఇయేళే రా స్తన్నా. యేదీ. నీ సేత్తో వో బీడీకట్ట సారేయ్. యిప్పుడే వొస్తా మళ్ళీ!"

జెయిల్లోంచి వచ్చేదని జాలి పడిందో, భయపడిందో, వెంటనే బీడీకట్టొకటి జోగులికి అందించింది కనకాలు. బీడీ వెలిగించి గబగబా అంగలువేస్తూ ప్రక్కసందులోకి దారితీసాడు జోగులు.

"అవును. మేష్టరు బాబుని సూడాల! ఆ బాబు వొంట్లో యెలాగుందో యేటో! కాన్నాళ్ళై పోనాదిసూసి. భగమంతుడేటి సేసేదో యేటో! యేటిసేస్తాడు, ఆ బాబుని సల్లగా సూస్తాడు. వొర్లష్మమ్మ కూసింత వొళ్ళు సేసుంటాది. యింటి నిండా దీపాలెట్టి నాన్నగోర్కి కాళ్ళు పిసుకుతూ వుంటాది. రావుడు సొక్కా లాగో యేసుకుని సూడముచ్చటగా వుంటాడు. వొర్లష్మి వొళ్ళుసేస్తే - అవును - జెమున్లాగుంటాది యెళ్ళ గానే మేష్టరుగోరు "యినంతా నీ సలవే జోగులూ" అంటారు ఆనం


త్వరలో త్వరలో

"గులాబి" సచిత్ర మాసపత్రిక

ప్రారంభ సంచికలో శ్రీయుతులు రాచకొండ విశ్వనాథశాస్త్రి, పాలగుమ్మి పద్మరాజు, చాగంటి సోమయాజులు, కాళీపట్నపు రామారావు, అంగర వెంకట కృష్ణారావు, ద్విభాష్యం రాజేశ్వరరావు, దాశరథి, చెరబండరాజు, నిఖిలేశ్వర్, శ్రీమతి కొలిపాక రమామణి ప్రభృతులు రాస్తున్నారు.... ఇంకా ఎన్నో ఆకర్షణలు.... ఎన్నో శీర్షికలు....

పేజీలు 100 1/8 డెమ్మీ సైజు వెల : 80 పై

ఏజంట్లకి 25% కమిషన్

వివరాలకి :

**GULABI** 14-15, S. R. KOIL St,
VISAKHAPATNAM-1

దంగా. అంతకంటె తనకేటి కావాలి ? యింకా, డబ్బు కావాలేటని తనే అరి నడగాల ! యెక్కడో సంపాయించి ఇయ్యాల !" ఓ నిముషం ఆగి, పక్కనే పేవ్‌మెంట్ మీదున్న కుర్రాణ్ణి "యేరా నర్సింవులూ, బటానీ లెన్తావేటి ?" అంటూ ఓ గుప్పెడు బఠానీలు అందుకొని, ఒక్కొక్కటీ నోట్లో వేసికొంటూ, ఆలోచించు కొంటూ, మరోసందు మలుపు తిరి గాడు జోగులు.

ఎదురుగా పెద్ద పెళ్ళి పందిర. బ్యాండుమేళం వాళ్ళు "జియాబేకరార్ హై" పాట వాయిస్తున్నారు.

"యెదవ నాయాళ్ళు, తుప్పట్టేసిన పాటలు తప్ప యీళ్ళ కేటీరావు !" విసుక్కున్నాడు జోగులు.

పందిట్లోనే మరో ప్రక్క జన మంతా హుషారుగా ఈలలేస్తూ చప్పట్లు చరుస్తున్నారు. పందిరి బైటినుండే అటు తిరిగి జనం మధ్యలో జేరేడు బఠానీలు తింటున్న జోగులు "ఇదేటో సూపిపోదారి" అనుకున్న జోగులి నోట్లో బఠానీకి బదులు చిన్న బెడ ముక్కొకటి పడింది. "ఛీ !" అని ఉమ్మే సేడు. ఎదురుగా, విలాసంగా నవ్వుతూ, మీసాలు మెలిపెట్టుకుంటున్న జరీ కండువా ఆసామీ జేబుమీద పడింది జోగులిదృష్టి. "పన్లోపని, వొర్లమ్మమ్మ యింటికి వొట్టి సేతులో యెళ్ళడం యెందుకు ?" - మెల్లగా ఆ సామీ ప్రక్కనే జేరాడు.

జనాలంతా ఉషారుగా ఈలలేస్తు న్నారు, చిన్నా, పెద్దా, గొప్పా, బీదా అంతా ఖుషీగా చిటికలేస్తున్నారు.

"ఎయిర సిన్నోడెయ్యిరా, ఎయిరా నీ సోకునూడ" వేశ్యమాత గావుపాసు, కిళ్ళీ బుగ్గన బిగించి, తాళంవేస్తూ, అసహ్యంగా పాడుతుంది.

"ఏ సన్నా, ఏ సన్నా నాయుడుగోరి జోబీమీద "సెయ్యి !" - "ఇదేమంచి సమయ"మనుకొని, అటూ ఇటూ చూస్తున్న జోగులికి, గొంతెవరో నులి మేసినట్లెయింది ! నరాలన్నీ ఉంగ చుట్టేసినట్లెంది ! ! గుడుగాలిలో కొది లేసి అచేతనంగా నిలబడి పోయేడు !

ఎదురుగా - జెమున · కాదు "వొర్లమ్మ !!" వేశ్యమాత సాటకి ఉషారుగా గెంతుతున్న "జెమున్లాటి వొర్లమ్మ !" - ప్రక్కనే, పళ్ళమధ్య బీడీ నొకదాన్ని నొక్కిపెట్టి, 'ఇస్సస్స' మని పొగ వదుల్తూ, చమకబారు పచ్చ రంగు సిల్కుజుబ్బాతో, ట్యూబ్‌లైట్ల కాంతిలో మెరిసిపోతూ డోలుమీద దరువేస్తున్న "రావుడు" ! !

కొయ్యబారిపోయిన జోగులు తేరు కుని, కళ్ళు నులుముకొని చూసేసరికి చుట్టూ చీకటిమాత్రం దట్టంగా అలుకు నుంది. ఖాళీ అయిపోయిన బుర్రతో, అలవాటైన దారమ్మట అలవాటైన చోటకి, చీకట్లోనే అడుగు లేసికొంటూ - వెళ్ళిపోయేడు జోగులు !

•••